14,15 తేదీల్లో అద్విక-23 టెక్ ఫెస్ట్

ప్రజాశక్తి-రాజానగరం

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 14,15 తేదీలో 'అద్విక 23' జాతీయ స్థాయి టెక్‌ఫెస్ట్ ను నిర్వహిస్తున్నామని విసి ఆచార్య కె.పద్మరాజు తెలిపారు. విశ్వవిద్యాలయంలో శనివారం "అద్విక-23" జాతీయ స్థాయి టెక్ ఫెస్ట్ కు సంబంధించిన బ్రోచర్ ను వీసీ ఆవిష్కరించి వివరాలను వెల్లడించారు. యూనివర్సిటి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో రెండు రోజులు 14,15 తేదిలలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి టెక్ ఫెస్ట్ "అద్విక-23"ను నిర్వహిస్తున్నారని అన్నారు. మరిన్ని వివరాలకు యూనివర్సిటీ వెబ్సైట్ aknu.edu.in లేదా 7093008482 ద్వారా సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్టర్ ఆచార్య జి. సుధాకర్, ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సిఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఈ నెల 30న నిడదవోలు పట్టణంలో నిర్వహించే 'వైఎస్‌ఆర్ నేస్తం" రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో పాల్గొననున్న నేపథ్యంలో ముందస్తు ఏర్పాట్లను పరిశీలించినట్లు జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, రాజమహేంద్రవరం కమిషనర్ కె. దినేష్ కుమార్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం ఆగస్ట్ 30న సిఎం జగన్ జిల్లా పర్యటన నేపథ్యంలో నిడదవోలు లో ముందస్తు ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్, మునిసిపల్ కమిషనర్ కె.దినేష్ కుమార్, ఎంఎల్ఎ జి.శ్రీనివాస నాయుడు ఇతర అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టరు ఎన్.తేజ్‌భరత్ మాట్లాడుతూ సిఎం పర్యటన నిమిత్తం హెలిప్యాడ్ నుంచి సభా వేదిక వరకు రోడ్ షో నిర్వహిస్తున్న దష్ట్యా బ్యారికెడ్లు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలకు పార్కింగ్ కోసం ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. వర్ష సూచనలు నేపథ్యంలో పర్యటించి అధికారులకు సూచనలు చేసినట్లు తెలిపారు. మునిసిపల్ కమిషనర్ కె. దినేష్ కుమార్ మాట్లాడుతూ, సభా వేదిక, వివిఐపి గ్యాలరీ, ఇతర గ్యాలరీల కు చెంది సూచనలు చేసినట్లు తెలిపారు. నిడదవోలు ఎంఎల్ఎ శ్రీనివాస నాయుడు సిఎం జగన్ నిడదవోలు పర్యటన లో రాష్ట్ర స్థాయి వైయస్ఆర్ కాపు నేస్తం కార్యక్రమం ద్వారా లబ్ధిదారుల ఖాతాకు నేరుగా నగదు జమ చేసే కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు ఆర్‌డిఒలు ఎస్.మల్లిబాబు, ఎస్ఇ పిఆర్ ఎబివి.ప్రసాద్, పీడీ డ్వామా పి.జగదాంబ, ఎస్ఇ ఆర్‌డబ్ల్యూఎస్ డి.బాల శంకర రావు, తహాశీల్దార్, ఎంపిడిఒ, నిడదవోలు మునిసిపల్ కమిషనర్, ఇతర జిల్లా అధికారులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

నిడదవోలులో సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా జెసి తదితరులు

వర్షాకాలంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

కమిషనర్ దినేష్‌మార్

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

రానున్న రోజులలో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని రాజమహేంద్రవరం కమిషనర్ కె.దినేష్ కుమార్ ఆదేశించారు. ఈ ఉదయం ఆకస్మికంగా కురిసిన వర్షాల వల్ల నీరు నిలబడే అవకాశమున్న ఆల్కట్ గార్డెన్స్ గూడ్ షెడ్ ఏరియా, శ్యామలా సెంటర్, కంబాలచెరువు, జెఎన్.రోడ్డు, కష్ణ నగర్, తుమ్మలావ తదితర ప్రాంతాలలో ఇంజినీరింగు మరియు పబ్లిక్ హెల్త్ విభాగము అధికారులతో కలిసి విస్తతంగా పర్యటించారు. కాలువలలో చేరుతున్న మట్టి మరియు యితర వ్యర్థాలను ప్రతి రోజు తీసివేసి నీరు నిలువకుండా పారేలా చేయాలని అన్నారు. వర్షము ప్రారంభం కాగానే లోతట్టు ప్రాంతాలను అధికారులు సందర్శించి ముంపు లేకుండా చూడాలని ఆదేశించారు. ఎటువంటి అలసత్వాని తావివ్వరాదని అన్నారు. పర్యటనలో సూపరింటెండెంట్ ఇంజినీరు జి.పాండురంగారావు, మున్సిపల్ హెల్త్ అధికారి డా.ఎ.విన్నూత్న, ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు శేషగిరిరావు, ఇంజినీరింగ్, పబ్లిక్ హెల్త్ విభాగపు అధికారులు పాల్గొన్నారు.

వర్షం నీరు నిల్వ ఉన్న ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కమిషనర్ దినేష్‌కుమార్

ఓటర్ల జాబితా సవరణ త్వరితగతిన పూర్తి చేయాలి

ఓటర్ల జాబితా సవరణ త్వరితగతిన పూర్తి చేయాలని రాజమహేంద్రవరం కమిషనరు కె.దినేష్ కుమార్ బూత్ లెవెల్ అధికారులను ఆదేశించారు.

నగరపాలక సంస్థ కార్యాలయములో జరుగుతున్న ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులకు సంబంధించి ఆన్ లైన్ జరుగుతున్న విధానాన్ని ఆయన పరిశీలించారు. ప్రతి రోజు క్షేత్రస్థాయిలో తనిఖీ చేయుచున్న చేర్పులు, మార్పులు, తొలగింపులకు సంబంధించిన వివరములు ఎలక్షన్ సెల్ కు అందచేయాలని అన్నారు. దాఖలు అయిన అన్ని ఫారములు నిశితంగా పరిశీలించి చర్య తీసుకోవాలని సంబంధిత సూపర్‌వైజర్లు, బూత్ లెవెల్ అధికారులను ఆదేశించారు.

ప్రభుత్వాసుపత్రుల్లో సదుపాయాల అభివృద్ధి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్(అనపర్తి)

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తూ ప్రభుత్వాసుపత్రుల్లో మౌలిక సదుపాయాలు, మానవ వనరుల అభివృద్ధి చేయడం జరిగిందని సహాయ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం అనపర్తి నియోజక వర్గ పరిధిలో ఎఎన్‌ఎం, ఆశా వర్కర్లు, ఇతర ఆరోగ్య, అనుబంధ శాఖల సిబ్బంది తో సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా సి.యశ్వంత్ కుమార్ మాట్లాడుతూ పిహెచ్‌సి, సిహెచ్ సి పరిధిలోకి వచ్చే గర్భిణులకి చెందిన అన్ని కేసులను ప్రభుత్వాసుపత్రుల్లో నే చేయాలని ఆదేశించారు. ఆమేరకు అన్ని ప్రభుత్వాసు పత్రుల్లో ఆరోగ్యశ్రీ అందుబాటులో ఉంచామన్నారు. మాతృ మరణాలు సంభవించకుండా ప్రభుత్వం వైద్య సిబ్బంది తీసుకోవలసిన జాగ్రత్తలపై మార్గదర్శకాలు జారీ చేసిందని, వాటిని అమలు చేయాలన్నారు. గర్భిణుల రవాణా కోసం 108, 104 మరియు తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్‌లను ఉపయోగించుకోవచ్చునని తెలిపారు. రక్త హీనత అధిగమించేందుకు అవసరమైన మందులు ఇవ్వాలన్నారు. కోరారు. డిసిహెచ్‌ఎస్ డాక్టర్ ఎమ్.సనత్ కుమారి, డిప్యూటీ డిఎంహెచ్‌ఒ, ఏరియా ఆసుపత్రి అనపర్తి, సామాజిక ఆరోగ్య కేంద్రం, కడియం ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

అసంఘటిత కార్మికులకు అవగాహనా సదస్సులు నిర్వహించాలి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్

అసంఘటిత కార్మికులకు వారి హక్కులు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సులను నిర్వహించాలని సంబంధిత అధికారులకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ గంధం సునీత సూచించారు.శనివారం తూర్పు గోదావరి జిల్లా న్యాయస్థాన ఆవరణలో ఆమె ఆధ్వర్యంలో అసంఘటిత కార్మికుల సంక్షేమం కోసం పని చేస్తున్న వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో, స్వచ్ఛంధ సేవ సంస్థలతో సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ అవగాహన సదస్సులు నిర్వహించడంతో పాటు వారి సమస్యలను తెలుసుకొని సత్వర పరిష్కారం చూపేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. రెండు వారాల పాటు ఈ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. అందుకు అనుగుణంగా కార్యాచరణ నివేదికను జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు అందించాలని ఆదేశించారు. 'నల్సా - అసంఘటిత కార్మికులకు న్యాయ సేవల పథకం, 2015' ద్వారా న్యాయ సేవాధికార సంస్థలు అందిస్తున్న సేవల గురించి వివరించారు. డిఎల్‌ఎస్‌ఎ కార్యదర్శి కె. ప్రత్యూష కుమారి, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా రెవెన్యూ అధికారులు, కార్మిక శాఖ అధికారులు, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారులు, వివిధ స్వచ్ఛంధ సేవా సంస్థల వారు ఈ సమావేశానికి హాజరయ్యారు.

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత

విటి హైస్కూల్ హెచ్‌ఎం రామలింగేశ్వరరావుకు డాక్టరేట్

అభినందించిన డిఇఒ అబ్రహాం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

స్థానిక వీరేశలింగం ఆస్తికోన్నత ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. రామలింగేశ్వరరావు కు ప్రభుత్వ పాలనా శాస్త్రం నందు 'గవర్నన్స్ ఆఫ్ నేషనల్ రూరల్ హెల్త్ మిషన్, ఎ స్టడీ ఆన్ ది రోల్ ఆఫ్ ఆశ ఇన్ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ రూరల్ హెల్త్ మిషన్ ఇన్ ఈస్ట్ గోదావరి డిస్ట్రిక్ట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్" అనే పరిశోధనా అంశమునకు అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం(హైదరాబాద్) వారు డాక్టరేట్ ప్రదానం చేశారు. రామలింగేశ్వరరావు గోకవరం మండలం పెంటపల్లి అనే గ్రామమునకు చెందినవారు. ఇటీవల జరిగిన బదిలీల లో ఆయన ప్రభుత్వ ఉన్నత పాఠశాల కోరుకొండ నుంచి బదిలీపై విటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు ప్రధానోపాధ్యాయునిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భం గా జిల్లా విద్యాశాఖాధికారి ఎస్. అబ్రహాం, రాజమహేంద్రవరం డివిజన్ ఉప విద్యాశాఖాధికారి ఎం. తిరుమలదాస్, అర్బన్ రేంజ్ డి ఐ ఆఫ్ స్కూల్స్ బి.దిలీప్ కుమార్, తల్లి తండ్రుల కమిటీ ఛైర్మన్ విజయ దుర్గారెడ్డి, మరియు పాఠశాల సిబ్బంది అభినందించారు.**గోకవరం** పెంటపల్లి గ్రామానికి చెందిన కె.రామలింగేశ్వరరావు శనివారం డాక్టరేట్ అందుకున్నారు. ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు.

డిఇఒ అబ్రహాంతో రామలింగేశ్వరరావు

ప్రతిభ ప్రోత్సాహకాలు అందజేస్తున్న దృశ్యం

విద్యార్థి దశలో లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

ప్రజాశక్తి-కడియం

విద్యార్థి దశ అత్యంత కీలకమైందని, ఆ దశలో లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగితే విజయం వరిస్తుందని పోలవరం ప్రాజెక్ట్ డిప్యూటీ కలెక్టర్ వరదా సుబ్బారావు అన్నారు. శనివారం కడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2022-23 విద్యా సంవత్సరానకి రూ.30 వేల ప్రతిభ ప్రోత్సాహకాన్ని తన కుటుంబ సభ్యులతో కలిసి విద్యార్థినీవిద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు టి.సత్యనా రాయణ అధ్యక్షత వహించగా, ఏపీ టూరిజం డిప్యూటీ కలెక్టర్ ఒంటెద్దు స్వామి నాయుడు, తహశీల్దార్ సుజాతలు ముఖ్య అతిథులుగా విచ్చేసారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ పేదరికం చదువుకు అడ్డు కాకూడదని అన్నారు. సత్యనారాయణ మాట్లాడుతూ తాను చదువుకున్న పాఠశాలలోని విద్యార్థులు తనలా ఉన్నత శిఖరాలు చేరుకోవాలన్న ఆకాంక్ష మేరకు నగదు ప్రోత్సాహాన్ని అందిస్తున్న సుబ్బారావు పలువురికి స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గొల్లపల్లి సత్యనారాయణ, రాజు, డేవిడ్, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



తుంపర.. సాగు

వేమగిరిలో తొలి డిటిసిపి లేఔట్ ప్రారంభం

అధునాతన హంగులతో రూపుదిద్దుకున్న కెవిఆర్ హిల్ వ్యూ రెసిడెన్సీ

ప్రజాశక్తి-కడియం

జాతీయ రహదారికి అతి సమీపంలో వేమగిరి వద్ద తొలి డిటిసిపి లేఅవుట్ అందుబాటులోకి వచ్చింది. ఎత్తైన కొండ ప్రాంతం, చుట్టూ పచ్చని నర్సరీలు. చేరువగా గోదావరి నది నుండి వీచే చల్లని గాలులు. అక్కడే పర్యాటక ప్రాంతంగా విరాజిల్లుతున్న బుద్ధ విహార్, చూపరులను ఆకర్షించే అతి ఎత్తైన బుద్ధ విగ్రహం. బొబ్బిలి బ్రహ్మన్న సినిమాతో పాటుగా పలు సినిమాలు షూటింగ్ చేసిన ఆలయ సమూహాలు, ఆ ప్రాంతం అద్భుతాన్ని తలపిస్తుంది. అటువంటి ప్రదేశంలో ప్రముఖ కెవిఆర్ సంస్థల అధినేత, క్లాస్ వన్ రైల్వే కాంట్రాక్టర్ కోలా వెంకటరాజు, ప్రముఖ బిల్డర్ అక్కిన ఆనందబాబులు ఈ వెంచర్‌ను తీర్చిదిద్దారు. రుడా అప్రూవల్‌తో 40 అడుగుల విశాలమైన రహదారులతో , డ్రైనేజీ సౌకర్యాలు కల్పించారు. ఇంకా ఓపెన్ ఎయిర్ జిమ్ , పొల్యూషన్ ఫ్రీ జోన్ పార్కుల విస్తరణ, పిల్లలకు ఆట స్థలాలు, వాకింగ్‌ట్రాక్, క్రికెట్ ప్రాక్టీస్ నెట్ వంటి ఏర్పాట్లు కూడా సమకూరుస్తున్నారు. అలాగే ప్రతి ప్లాట్‌కు తాగునీరు అందించడం, ఎల్‌ఇడి స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయనున్నారు. నగర లేఔట్లకు తలదన్నే కార్పొరేట్ స్థాయిలో కెవిఆర్ హిల్ వ్యూ రెసిడెన్సీ రూపుదిద్దుకుంది. ఈ వెంచర్ను శ్రావణమాసం ఏకాదశి రోజైన శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా పలువురు గుత్తేదారులు , రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు.

డిటిసిపి లేఔట్ ప్రారంభం

లేఔట్ వ్యూ

నినాదాలు చేస్తున్న గ్రామస్తులు

ఇళ్ల స్థలాలను దళితులకే ఇవ్వాలి

ప్రజాశక్తి-గోపాలపురం

దళితపేటలో ఉన్న ఇళ్లస్థలాలను దళితులకే ఇవ్వాలని లేనిపక్షంలో ఇతరులకు ఇస్తే ఊరుకోబోమని పెద్దగూడెంలోని గ్రామస్తులు తెలిపారు. శనివారం స్థానిక పెద్దగూడెంలోని గ్రామస్తులు మాట్లాడుతూ 1.5 సెంట్లు చెప్పునా 13 స్థలాలు ఏర్పాటు చేసి ఇతర ప్రాంతాల వారికి అందజేసేందుకు అధికార పార్టీ నాయకులు రెవెన్యూ యంత్రాంగం సిద్ధపడ్డారని అన్నారు. అందులో భాగంగా శనివారం వీఆర్వోలు, సచివాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్లు ఇతరులను తీసుకువచ్చి భూమిని వారికి అప్ప చెప్పేందుకు, అందులో ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు సిద్ధపడటంతో గ్రామస్తులు పెద్ద ఎత్తున చేరుకొని ఆ భూమిని ఇతరులకు ఇవ్వద్దంటూ వ్యతిరేకించారు. ఈ కార్యక్రమంలో కొడవటి చిన్న వెంకటేష్, తానేటి వీరరాఘవులు, కొడవటి పెద్ద వెంకటేష్, రాపాక జయరాజు, గంజి బాలకృష్ణ, నక్క కవాడయ్య, కరిపోతు కుటుంబరావు, సుమారు 100 మంది పైగా గ్రామస్తులు పాల్గొన్నారు.

గడప..గడపకూ కార్యక్రమంలో మంత్రి వనిత

ప్రజా సంక్షేమమే వైసిపి ధ్యేయం

ప్రజాశక్తి-చాగల్లు

ప్రజాసంక్షేమమే వైసిపి ధ్యేయమని రాష్ట్ర హోం , విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత అన్నారు. గడప..గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 127వ రోజు చాగల్లు మండలం చాగల్లులో ఆమె శనివారం పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్లుగా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న పథకాలను ఆమె వివరించారు. ఏవైనా సమస్యలున్నా, అర్హులై ఉండి ఎవరికైనా పథకాలు అందకపోయినా వెంటనే తెలియజేయాలన్నారు. ఈ క్రమంలో పలువురు ఆమె దృష్టికి తీసుకువచ్చిన చిన్నచిన్న సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గ స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

పోలవరం నియోజకవర్గ పరిధిలోని పోలవరం మండలం గూటాల గ్రామానికి చెందిన కట్టూరి కొండయ్య భార్య దుర్గ గుండె సంబంధిత వ్యాధితో నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతోంది. ఈ నేపథ్యంలో సీఎంఆర్‌ఎఫ్ నుంచి మంజూరైన రూ.7 లక్షల లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్‌ఒసి) పత్రాన్ని శుక్రవారం రాత్రి రాష్ట్ర హోం మంత్రి, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత అందజేశారు. చేశారు. చాగల్లు మండలం చాగల్లులో గడప..గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఈ పత్రాన్ని కట్టూరి కొండయ్యకు అందజేశారు. కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గ స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో 'మహాశక్తి '

ప్రజాశక్తి- గోకవరం

మండలంలోని గాదేలపాలెం గ్రామంలో శనివారం టిడిపి మహా శక్తి కార్యక్రమం టిడిపి అధ్యక్షులు మంగరౌతు రామకష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గళ్ళ రాము గల్లా కష్ణ, ఉంగరాల రాము, పాలూరు బోసు బాబు, కంచుమర్తి రాఘవ సీతారామయ్య, కోట సత్యవతి, ధర్మానందకుమారి, సూర్యవతి, రాపాక లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి హామీ'లో అవకతవకలు

ప్రజాశక్తి -గోకవరం

గోకవరం మండలంలో జరిగిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో భాగంగా జరిగిన పనుల్లో రూ.92,320వేల వరకు అవకతవకలు జరిగినట్లు తేలింది. మండలంలోని 771 పనులకు సంబంధించి ఈ అవకతవకలు చోటుచేసుకున్నాయని ఎంపిడిఒ కె.పద్మజ్యోతి తెలిపారు. గోకవరం మండలంలోని 14 గ్రామ పంచాయతీ పరిధిలో 2022 ఏప్రిల్ 1 నుంచి 2023 మార్చి 31 వరకు రూ.12 కోట్ల 91 లక్ష20వేల350 విలువైన 771 పనులు చేపట్టారు ఈ పనులులకు సంబంధించి ఈనెల 15వ తేదీ నుంచి 25వ తేదీ వరకు ఆడిట్ నిర్వహించి వాటిపై శనివారం ప్రజావేదిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపిపి సంకర శ్రీవల్లి భర్త సుంకర వీరబాబు రాజమహేంద్రవరం ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.జగదాంబ, అంబుడ్స్ మెన్ ఎం.జ్యోతి పాల్గొన్నారు సామాజిక తనిఖీ నందు గుర్తించిన అంశాలపై రూ.92,300 వేలు రికవరీ, రూ.వెయ్యి జరిమానాను రికవరీ చేయవలసిందిగా ఆదేశించారు. గంగంపాలెం కొత్తపల్లి మల్లవరం గ్రామపంచాయతీలో రోడ్డుకి రెండు వైపులా నాటిన మొక్కలు చనిపోయిన కారణంగా వాటి స్థానంలో తిరిగి కొత్తగా మొక్కలు నాటించవలసినదిగా ఆదేశించారు గంగపాలెం గ్రామంలో గ్రామస్తులు అభ్యంతరం తెలిపిన సింహాద్రి చెరువు పూడికతీత పై అంబుడ్స్ మెన్ అధికారి విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, ఎస్‌ఆర్‌పిలు బి.తులసి నాయక్, ఎపిఒ పిఎస్.అప్పలరాజు, ఉపాధి హామీ పథకం సిబ్బంది, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు

ఘనంగా మదర్ థెరిసా జయంతి

శాటిలైట్ సిటీలో థెరిసా విగ్రహాన్ని పూలమాల వేస్తున్నదృశ్యం

మదర్ థెరిసా జయంతిని జిల్లావ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించారు

ప్రజాశక్తి-యంత్రాంగం

రాజమహేంద్రవరం రూరల్ శాటిలైట్ సిటీ గ్రామం నందు మధర్ థెరిస్సా ఏసుప్రభు సేవ సమితి వ్యవస్థాపకులు నూనె రమణ ఆధ్వర్యంలో మధర్ థెరిసా జయంతిని ఘనంగా నిర్వహించారు ముఖ్యఅతిథిగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా డిసిసిబి ఛైర్మన్ ఆకులు.వీర్రాజు పాల్గొని మధర్ థెరిసా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్ డ్రంకాని.రవణమ్మ మాజీ వైస్ ప్రెసిడెంట్ కడవకొల్లి వెంకటేశ్వరరావు బొమ్మ శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు. **ఉండ్రాజవరం**మండలంలోని కాల్దరి లో ఆదర్శ ఫ్రెండ్స్ యూత్ సర్కిల్ ఆధ్వర్యంలో మదర్ థెరిసా జయంతి నిర్వహించారు. నిడదవోలు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావు మదర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి సభ్యుడు కోమట్లపల్లి సుబ్బారావు, ఉండ్రాజవరం మండల టిడిపి పార్టీ అధ్యక్షులు సింహాద్రి రామకష్ణ తదితరుల పాల్గొన్నారు. **పెరవలి** కానూరు గ్రామంలో ఉన్న రమా గాయత్రి ఇంగ్లీష్ మీడియం స్కూల్ , బిఎస్‌విఆర్ జూనియర్ కాలేజ్ విద్యార్థుల సమక్షంలో మదర్ థెరిసా జయంతిన నిర్వహించారు. కార్యక్రమంలో మండల లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కోలా సీతయ్య నాయుడు, ట్రెజరర్ అడపా బాల సుబ్రహ్మణ్యం, సీనియర్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. **తాళ్లపూడి** మదర్ థెరిసా జయంతిని రాగోలపల్లి ఎంపిపి పాఠశాల ఆవరణలో నిర్వహించారు. నోబెల్ గ్రహీత చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దున్నా దుర్గారావు, ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. **చాగల్లు** మదర్ థెరిసా జయంతి సందర్భంగా మదర్ థెరిసా సేవా సమితి అధ్యక్షులు పోలిశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎఎంసీ మాజీ ఛైర్మన్ ఆళ్ల హరిబాబు, కరటూరు సతీష్, కోడూరు ప్రసాద్ తదితరులు తెలిపారు.**నల్లజర్ల** దూబచర్ల గ్రామంలో స్థానిక శ్రీ సంఘమిత్ర విద్యాలయ నందు లయన్స్ క్లబ్ దూబచర్ల, ఆధ్వర్యంలో మదర్ థెరిసా జయంతి నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు కెల్లా వాసు, స్కూల్ డైరెక్టర్ అంబటి శ్రీనివాసరావు, దూబచర్ల గ్రామ సెక్రెటరీ బి. రత్నం, ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.**సీతానగరం** శనివారం మదర్ థెరిసా జయంతి సందర్భంగా జిల్లా సేవాదళ్ అధ్యక్షులు పెద్ద పార్టీ డాక్టర్ బాబు మిత్రమండలి ఆధ్వర్యం లో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఎల్ఎ జక్కంపూడి రాజా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సీతానగరంలో మదర్ థెరిసా రక్తదాన శిబిరం, వికలాంగుల పిల్లలకు దుస్తుల పంపిణీ,వద్ధులకు పండ్ల పంపిణీ, స్కూళ్ళ విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ గంటా శ్రీను నాయకులు తదితరులు పాల్గొన్నారు.

థెరిసా విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న శేషారావు

వైద్యశిబిరంలో పాల్గొన్న ఎంఎల్ఎ రాజా



ఫిర్యాదుచేస్తున్న వైసిపి సోషల్ మీడియా సభ్యులు

లోకేష్ పై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-తాళ్లపూడి

రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా యువగళం పాదయాత్రలో కార్యకర్తలు రెచ్చిపోయే విధంగా ప్రసంగిస్తున్న నారా లోకేష్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ వైసిపి సోషల్ మీడియా సభ్యులు శనివారం తాళ్లపూడి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కొవ్వూరు నియోజకవర్గ వైసిపి సోషల్ మీడియా కన్వీనర్ తాళ్లపూడి మండల ఎస్‌సి సెల్ అధ్యక్షులు సిర్రా గంగారావు ఆధ్వర్యంలో తాళ్లపూడి ఎస్‌సి కెవి.రమణకు లోకేష్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో ఎంపిపి జొన్నకూటి పోసిరాజుతో పాటు ఎన్.సురేష్, ఎం.అచ్చిబాబు, ఎ.చినబాబు, టి.నాని, పి.నవీన్ కుమార్, ఒ.అశోక్ తదితరులు ఉన్నారు.

సమస్యలతో జనం సతమతం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

గోదారి గలగలలు

ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్రతో వెలుగులోకి సమస్యలు

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన విద్యార్థి సంగ్రామ సైకిల్ యాత్రతో విద్యా సంస్థలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయి. రాష్ట్రంలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా టిడిపి, జనసేన వంటి పార్టీలు పాదయాత్ర చేస్తున్న విషయం విదితమే. గతంలో వైసిపి అధినేత కూడా పర్యటనలు చేశారు. ఇటువంటి యాత్రకు భిన్నంగా సమస్యల పరిష్కారమే ఎజెండాగా విద్యార్థి సంఘం చేపట్టిన యాత్రకు విశేష మద్దతు లభించింది. ఈ నెల 21వ తేదీన రాజమహేంద్రవరంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రారంభించగా 24వ తేదీన కందుకూరి రాజ్యలక్ష్మి వుమెన్స్ కాలేజీలో ముగిసింది. యాత్రలో భాగంగా కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వాలు విద్యా రంగంలో అమలు చేస్తున్న విధానాల ఫలితంగా ఎదురౌతున్న ఇబ్బందులను విద్యా ర్థి సంఘం నేతలు వివరించారు. ప్రారంభ, ముగింపు సభల్లో పిడిఎఫ్ఐ ఎంఎల్‌సి ఇళ్ల వెకంటేశ్వరరావు, ఎంఎల్‌సి షేక్ సాబ్జి పాల్గొని తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పాటు, ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థి సంఘం నేతలు సంగ్రామ యాత్రలో భాగంగా 40 విద్యాసంస్థలను పర్యటించి సమస్యలను గుర్తించారు. పలు డిమాండ్‌లను ప్రభుత్వం దృష్టికి ఎస్ఎఫ్ఐ తీసుకువెళ్లారు. సుమారు 22 డిమాండ్‌లతో యాత్ర ముందుకు సాగింది.

కాలుష్య కారక పరిశ్రమలపై అభ్యతరం

కోరమండల్ పరిశ్రమ విస్తరణపై ప్రజలు అభ్యంతరం చేశారు. ఇప్పటి వరకూ 20.50 లక్షల టన్నుల ఎరువులను ఉత్పత్తి చేస్తున్న ఈ పరిశ్రమ 30 లక్షల టన్నుల ఉత్పత్తి చేసేందుకు ప్రణాళికలు తయారు చేసింది. ఈ నేపథ్యంలో కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ప్రజల్లోని సందేహాలను నివృత్తి చేయలేదు. దీంతో ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు సైతం అభ్యంతరం వ్యక్తం చేశాయి. కాలుష్య కారక పరిశ్రమల వల్ల ఇప్పటికే కాకినాడ ప్రాంతంలో ఎదురౌతున్న ఇబ్బందులు విదితమే. ఈ నేపథ్యంలో కాలుష్య నియంత్రణకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారో ప్రజలకు జవాబివ్వాల్సిన యాజమాన్యం ఆ దిశగా చర్యలు తీసుకోలేదు. దీంతో 39మంది నేరుగా, 50 మంది లిఖిత పూర్వకగా తమ అభిప్రాయాలను వెల్లడించారు.

జిల్లాలో పోలీసుల పనితీరు సర్వత్రా విమర్శలకు దారి తీస్తోంది. గతంలో గోకవరం మండలం గుమ్మళ్లదొడ్డిలో జరిగిన సంఘటన జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైన విషయం విదితమే. తాజాగా కడియం పోలీసుల తీరు మరో సారి రచ్చకెక్కింది. ఈ ఘటనలో దళిత, ప్రజా సంఘాల ఆందోళనతో ప్రభుత్వ యంత్రాంగం దిగొచ్చి సదరు ఎస్ఐపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేయటంతో వివాదం సద్దుమణిగింది. ఈ ఘటనలో బాధితుడైన వడ్డి వెంకట ప్రసాద్ నిర్బంధ హింస కారణంగా తీవ్ర అనారోగ్యానికి గురై ఎట్టకేలకు ప్రాణాపాయం నుంచి బయటపట్టాడు. ప్రాణాలతో బయటపడి ఏడు రోజులైనా ఇప్పటికీ నిలబడలేని పరిస్థితిలో ఉన్నాడు. ఒక మిస్సింగ్ కేసులో తనను విచారించే క్రమంలో పోలీసులు వ్యవహరించిన తీరు విస్మయానికి గురిచేసింది. తాగునీరు అడిగితే మూత్రం తాగమన్నారని వాపోయాడు. క్రిమినల్ ప్రొసిజర్ కోడ్ ప్రకారం అనుమానితుని లేదా సాక్షిని గాని కేసు సంబంధించిన అంశాల గురించి తనకు తెలిసిన విషయాన్ని పోలీసుల ముందు తెలియపర్చడానికి అతనికి నోటీసు అందజేసి తేదీ సమయం తెలియజేయాల్సి ఉంటుంది. అలా కాక అదుపులోకి తీసుకునే అధికారం, హక్కు పోలీసులకు లేదు. ఒక వేళ అతనిని అదుపులోకి తీసుకుంటే ఎక్కడైతే అదుపులోకి తీసుకున్నారో అక్కడ స్థానికపోలీసు స్టేషన్‌లో అతని అరెస్టుకు సంబంధించి సమాచారం అక్కడ పోలీసు జనరల్ డైరీలో నమోదు చేయించవల్సి ఉంటుంది. అరెస్టయిన వ్యక్తికి అతని రక్త సంబంధీకులకు అరెస్టు సమాచారం తప్పనిసరిగా తెలియజేయాలి. ఈ కేసులో దీనికి భిన్నంగా కడియం పోలీసులు వ్యవహరించడంతో పాటు కేసు రాజీ చేసుకోవాలని బాధిత యువకుడికి నగదు ఆశ చూపారనే ఆరోపణలు సైతం విన్పించాయి.

28న కొబ్బరి చెక్కల కోసం వేలం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మరిడమ్మ అమ్మవారి ఆలయంలో కొబ్బరి చెక్కలు తీసుకునేందుకు ఈనెల 28న బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్టు ఆలయ ఎసి సిహెచ్.రామ్మోహనరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ అనువంశిక ధర్మకర్త డాక్టర్ చింతపల్లి బ్రహ్మాజీ ఆధ్వర్యంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ చల్లా ఉదయబాబు పర్యవేక్షణలో ఆలయ కాలక్షేప మండపంలో ఈ వేలం పాటలు నిర్వహిస్తామని చెప్పారు. రెండేళ్లకు సంబంధించి కొబ్బరి చెక్కలు తీసుకునే హక్కుకు సంబంధించి ఈ వేలంపాట నిర్వహిస్తున్నారన్నారు.

చలో గాజువాకను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

ఈ నెల 27న గాజువాకలో చేనేత సదస్సును విజయవంతం చేయాలని గాంధీ చేనేత సొసైటీ అధ్యక్షులు తూతిక సత్యనారాయణ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక అంకయ్యపేటలోని గాంధీ చేనేత సహకార సంఘం వద్ద జరిగిన సమావేశంలో చలో గాజువాక పోస్టర్‌ను విష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం చేనేత పరిశ్రమ తీవ్ర సంక్షోభంలో ఉందన్నారు. చేనేత కార్మికులకు చేతినిండా పని లేక, కుటుంబాలు గడవక ఇతర పనుల్లోకి వెళుతున్నారన్నారు. చేనేత సొసైటీలు సైతం అంతంత మాత్రంగా నడుస్తున్నాయన్నారు. చేనేత రంగంపై ఆధారపడ్డ అన్ని విభాగాల కార్మికులు పనులు లేక పస్తులతో అవస్థలు పడుతున్నారన్నారు. ఈ తరుణంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత రంగం పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గాజువాకలో జరిగే ఈ చేనేత సదస్సును విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్ కట్టా రాజబాబు, విశ్వనాథం పరదేశి, జల్దాని సుబ్రహ్మణ్యం, చల్లా రామకృష్ణ పాల్గొన్నారు.

చలో గాజువాక పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

పిహెచ్‌సికి వెళ్లే మార్గం సుగమం

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

వేట్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంనకు వెళ్ళేందుకు మార్గం సుగమం అయ్యింది. రహదారి ఇలా- పిహెచ్‌సికి వెళ్ళేది ఎలా అని ప్రజాశక్తి పత్రికలో వచ్చిన వార్త కథనంపై అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించారు. సామర్లకోట ఎంపిపి బొబ్బరాడ ఆదేశాల మేరకు బడ్జెట్, నిధుల కేటాయింపు లేకపోయినా ఆర్‌డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో సుమారు రూ.50 వేల వ్యయంతో తవ్విన కల్వర్టు స్థానే దానిని పూడ్చుతూ నిర్మాణం పనులు సోమవారం పూర్తి చేశారు. పనులు పూర్తి చేశామని రెండు రోజులు కల్వర్టు బాగా ఆరాక వినియోగంలోవి తెస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ జి పద్మరూప తెలిపారు.

రోడ్డులో పూర్తయిన కల్వర్టు నిర్మాణ పనులు

మణిపూర్ బాధితులకు పరుపుల పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో మణిపూర్ అల్లర్ల వల్ల సర్వం కోల్పోయిన 262 బాధిత కుటుంబాలకు రూ.4 లక్షల విలువైన పరుపులను అందజేసినట్లు కాకినాడ జిల్లా యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు దొమ్మేటి సామ్యూల్ సాగర్ తెలిపారు. శనివారం పెద్దాపురంలో ఆయన మాట్లాడుతూ ఈ సామగ్రిని సంస్థ రీజనల్ చైర్మన్ డాక్టర్ లంక పురుషోత్తమ దాసు, పిఠాపురం సంస్థ చైర్మన్ సికె.సింగ్, తుని సంస్థ చైర్మన్ ఎ.ఆనందకుమార్ తదితరుల ఆధ్వర్యంలో మణిపూర్‌లో పర్యటించి బాధితులకు అందజేశామన్నారు. బాధితులకు తమకు తోచిన రీతిలో సహాయ సహకారాలు అందించవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

బాధితులకు పరుపులు అందజేస్తున్న ప్రతినిధులు

పల్లంరాజు నియామకం పట్ల పలువురి హర్షం

ప్రజాశక్తి -కొత్తపేట

భారత మాజీ రక్షణ శాఖామంత్రి ఎం ఎం పల్లంరాజు ను కాంగ్రెస్ అధిష్టానం ఇటీవల భారత జాతీయ కాంగ్రెస్ అత్యున్నత నిర్ణయా ధికార కమిటీ సిడబ్ల్యూసి లో ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించడం పట్ల ఎ పి సి సి డెలిగేట్, కొత్తపేట అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముషిణి రామకష్ణారావు హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాకినాడ కాంగ్రెస్ కార్యాలయంలో ఎపిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు సమక్షంలో జరిగిన అభినందన సభలో పల్లంరాజుని ముషిణి రామకృష్ణ ఘనంగా సత్కరించారు

ప్రయోగాత్మకంగా నిరూపించగలిగేదే సైన్స్

ప్రజాశక్తి -కరప

భారతదేశం సైన్స్ అండ్ టెక్నాలజీ సహకారంతో చంద్రునిపైన మన జెండా ఎగురవేయగలిగామని విద్యార్థులకు ఉపాధ్యాయులు ఐ.ప్రసాదరావు తెలిపారు. శనివారం గురజానపల్లి హైస్కూల్లో పదో తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించారు. పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఏరో స్పేస్, ఏరోనాటికల్ ఇంజినీరింగ్, ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ వంటి ఎన్నో నూతన కోర్సులు అందుబాటులోకి వచ్చాయన్నారు.

రాజ్యాంగం ద్వారానే బడుగు వర్గాలకు రక్షణ

ప్రజాశక్తి -కరప

బడుగు బలహీన వర్గాలకు రాజ్యాంగం ద్వారా మాత్రమే రక్షణ కలుగుతుందని రంగరాయ కాలేజీ ప్రొఫెసర్ డాక్టర్ డి.వీరయ్య అన్నారు. శనివారం కరప చిరంజీవి కల్యాణ మండపంలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి రైట్స్ జస్టిస్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు చాట్రా శ్రీనివాసరావు, కార్యదర్శి వింత సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన దళిత బహుజన మహాగర్జనలో ప్రముఖ వైద్యులు డాక్టర్ బోండా సూర్యారావు మాట్లాడారు. సామాజిక స్పృహతో ఎన్నికల్లో విజ్ఞతతో ఓటు వినియోగించుకోవాలన్నారు. డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు దళిత బహుజనలు ఒక తాటిపైకొస్తేనే రాజ్యాధికారం సాధించగలరని డాక్టర్ చప్పడి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సవిలే రాజేష్, రొక్కాల నూకరాజు, జల్లా శివకుమార్, దాలిపర్తి శ్రీనివాస్, గ్రామాల వివిధ వర్గాలను చెందిన మహిళలు అంబేద్కర్ యువజన సేవా సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE IV ADDL. JUNIOR CIVIL JUDGE: KAKINADA
O.S.No. 1115/2022
Between:-
Sangadi Varahavataram ...Plaintiff
and
Pemmadi Devika,
W/o Adinarayana, DNo.51-13-127
Satyadevi Nagar, Jagannaickpur,
Kakinada ...Defendant
In the above matter the Defendant evading to receive suit summons from the Hon'ble Court. The above matter is posted to **25-09-2023** for the appearance of the Defendant before the Hon'ble Court at **10-30** A.M. on that day and present in-person or through his Advocate and file her objections if any. If she fails to appear before the Hon'ble Court, the matter will be decided in her absence.
// By Order //
G.V.R.Sarma, Advocate
D.No.8-14-22, G-7,
Rajaratna Residency, Gandhinagar,
Kakinada Kakinada-533004
Date: 26-08-2023 Cell: 94401 18123

ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఎన్నిక

పిఠాపురం : ఎస్ఎఫ్ఐ మండల కమిటీని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా బి.వెంకటేష్, కె.సిద్దు, ఉపాధ్యక్షునిగా ప్రకాష్, లోవరాజు, శ్రీకాంత్, ప్రసన్న, సహాయ కార్యదర్శులుగా శ్రీరామ్, చిన్ని, గణేష్, సభ్యులుగా భవాని, రాముడు, నారాయణ, యమిలి, రేష్మి, రమ్య, సాయి ఎన్నికయ్యారు.

హాస్టల్ విద్యార్థులకు కిట్లు పంపిణీ

ఐ.పోలవరం : జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదేశాల మేరకు మండలంలో ఉన్న సాంఘిక సంక్షేమ బాలికల వసతి గహంలో చదువు తున్న సుమారు 60 మంది విద్యార్థులకు రెడ్ క్రాస్ సొసైటీ సమకూర్చిన హైజినిక్ కిట్లను శనివారం అందజేశారు. కె.సత్యనారాయణ, వెంకటపతిరాజు పాల్గొన్నారు.

మహాజన సభ నోటీసు

కృషీవల కోకోనట్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ మహాజన సభ ది.27-09-2023 బుధవారం మధ్యాహ్నం 3:00 గంటలకు అంబాజీపేట మన కార్యాలయం డో.నెం. 1-144/1 (ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం భవనం పైన) నందు నిర్వహించుటకు నిర్ణయం జరిగినది. కావున మన కంపెనీ డైరెక్టర్లు, షేర్ హోల్డర్స్ మహాజన సభకు విచ్చేయవలసినదిగా కోరి ప్రార్థించుచున్నాము.

అంబాజీపేట,
26-08-2023
చైర్మన్
గణపతి వీర రాఘవులు
కృషీవల కోకోనట్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్, అంబాజీపేట, డో.నెం.1-144/1, అంబాజీపేట, డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.

నేరాలు ఘోరాలు

ఉద్యోగం ఇప్పిస్తామని మోసం

ప్రజాశక్తి-కొత్తపేట

ఉద్యోగం ఇప్పిస్తామంటూ మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు కొత్తపేట ఎస్ఐ వి.మణికుమార్ తెలిపారు. ఆవిడి గ్రామానికి చెందిన రాంపల్లి సుధీర్ రామచంద్రపురం కిట్స్ కాలేజ్‌లో బిటెక్ చేశాడు. చదువుకునే సమయంలో అదే కాలేజీలో ఇంగ్లీషు అధ్యాపకుడు రెడ్డి లక్ష్మీనారాయణతో పరిచయం ఏర్పడింది. విశాఖపట్నం షిప్‌యార్డ్‌లో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి రాజమహేంద్రవరానికి చెందిన రంపచర్ల కిశోర్‌ను పరిచయం చేసాడు. పలు దఫాలుగా కిషోర్‌కు రూ.2.90 లక్షలు ఇచ్చాడు. ఉద్యోగం కోసం అడుగుతుంటే కాలయాపన చేస్తుండడంతో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

పేకాడుతున్న ఐదుగురు అరెస్ట్

ప్రజాశక్తి-కొత్తపేట

పేకాడుతున్న ఐదుగురిని అరెస్ట్ చేసినట్టు ఎస్ఐ వి.మణికుమార్ తెలిపారు. వానపల్లి శివారు కోతులతోటలో పేకాట శిబిరంపై ఎస్.ఐ తన సిబ్బందితో దాడి చేశారు. ఐదుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.1650 స్వాధీనం చేసుకున్నారు. వీరిపై కేసు నమోదు చేసినట్టు ఎస్.ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి దుర్మరణం

ప్రజాశక్తి - తాళ్లరేవు

తూర్పుపేట వద్ద జగ్జీవన్‌రామ్ నగర్ ప్రాంతంలో జాతీయ రహదారి శుక్రవారం రాత్రి రెండు బైకులు ఢీకొని ఒక యువకుడు మరణించగా మరో ముగ్గురిగా గాయాలయ్యాయి. జార్జిపేటకు చెందిన షేక్ అబ్ ఖాదర్ (20) మరణించగా అతని సోదరుడు షేక్ బషీర్‌కు గాయాలయ్యాయి. మరో బైకుపైఉన్న యానాంకు చెందిన కర్రి రాజు, కోరంగి పంచాయతీ సీతారాంపురానికి చెందిన గుబ్బల కాళీ ప్రసాద్‌కు గాయాలయ్యాయి.

జెడ్‌పి పాఠశాలలో కంప్యూటర్ గది దగ్ధం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

కాలేరు జెడ్‌పి ఉన్నత పాఠశాలలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో కంప్యూటర్ గది దగ్ధమయ్యింది. శుక్రవారం రాత్రి విసిఆర్ గది నుంచి శబ్దం రావడంతో నైట్ వాచ్‌మ్యాన్ బక్కి శ్రీనివాస్ సర్పంచ్ కావేరి శేఖర్ బాబుకు, పాఠశాల హెచ్‌ఎం ముత్యాల రాజుకు సమాచారం అందించాడు. దీనిపై స్థానికంగా ఉంటున్న ఉపాధ్యాయులు పాఠశాలకు వచ్చి తలుపులు తెరిచేందుకు ప్రయత్నించారు. షార్ట్ సర్క్యూట్‌తో ఎసి నుంచి పొగలు రావడంతో సర్పంచ్ భర్త శేఖర్ బాబు మండపేట ఫైర్ స్టేషన్ కు ఫోన్ చేశారు. ఫైర్ సిబ్బంది, స్థానికులతో కలిసి మంటలను అదుపు చేశారు.


నెహ్రూను పరామర్శిస్తున్న నాయకులు

జ్యోతుల నెహ్రూకు పలువురి పరామర్శ

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

జగ్గంపేట మాజీ ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ సోదరి ఇటీవల మరణించడంతో ఇర్రిపాకలో జ్యోతుల నెహ్రూను శనివారం పలువురు పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం, కేంద్ర మాజీ మంత్రి మల్లిపూడి మంగపతి పల్లంరాజు నెహ్రూను పరామర్శించారు. వారి వెంట మరోతి శివ గణేష్, మళ్లిపూడి రాంబాబు, శ్రీవత్సవాయి బాబు, మట్టా ప్రసాద్, నక్కా సత్యనారాయణ, నకిరెడ్డి విష్ణు చక్రరావు, తూము చినబాబు, గణేషుల లక్ష్మణరావు ఉన్నారు.

మహిళా సమానత్వానికి కోర్టుల కృషి

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా మహిళలు ఎదగడానికి న్యాయస్థానాలు చట్టరీత్యా రక్షణ కల్పించడానికి విశేష కృషి చేస్తున్నాయని జెఎన్టియు ప్రొఫెసర్ డాక్టర్ ఆలపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా సమానత్వ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 1972 నుంచి ఆగస్టు 26న అంతర్జాతీయ మహిళా సమానత్వ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. మహిళలకు విలువ, గుర్తింపు లేని చోట స్వేచ్ఛ, స్వాతంత్రం వంటివి ఉండవన్నారు. నేడు ప్రపంచంలో అనేక దేశాల్లో స్త్రీలు పురుషులతో సమానమైన హక్కుల కోసం పోరాడుతున్నారన్నారు. కానీ మన దేశంలో మహిళలు పురుషులతో సమానంగా ఆకాశమే హద్దుగా ఎదుగుతున్నారన్నారు. అడబాల రత్న ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

స్మార్ట్ సిటీ అవార్డు అభినందనీయం

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

కాకినాడ నగరపాలక సంస్థకు ఇండియన్ స్మార్ట్ సిటీ అవార్డు -2022 ద్వితీయ పురస్కారం లభించడం పట్ల బోట్ క్లబ్ వాకర్స్ సంఘ అధ్యక్షుడు అడబాల రత్న ప్రసాద్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఇంటిలో వచ్చే వేస్ట్‌ను తడి, పొడి చెత్తగా విభజించడం, పరిసరాల పరిశుభ్రత పై ప్రజలను చైతన్యవంతం చేయడంతో బాటు చెత్తను రీసైకిల్ చేయడం వంటి విషయాల్లో ముందుండే స్మార్ట్ సిటీ నగరాలకు 'స్వచ్ఛ సర్వేక్షన్ అభియాన్' లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఉత్తమ పరిశుభ్రత నగరాలకు పురస్కారాలను అందజేస్తోందన్నారు. వీటిలో కాకినాడకు పరిశుభ్ర నగరంగా ద్వితీయ పురస్కారం లభించడం గర్వకారణం అన్నారు.

'వివిఎస్'లో నేడు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

వివిఎస్ విద్యాసంస్థల్లో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు విద్యాసంస్థల అధినేత అనిశెట్టి కృష్ణారెడ్డి తెలిపారు. ఉదయం 9 గంటల నుండి ఉచిత వైద్య శిబిరాన్ని ఆరోగ్య భారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ఫ్యామిలీ ఫిజీషియన్, క్యాన్సర్, మూత్రం, గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ ఐవి.రావు, ప్రణబ్, హర్షవర్ధన్, చంద్రమౌళి పాల్గొని రోగులకు వైద్య సేవలందిస్తారని తెలిపారు.

యానాం వార్తలు


ఎంఎల్ఎ పొన్నాడకు పుష్పగుచ్ఛమిస్తున్న రామ్మూర్తి, దినేష్

ఎంఎల్ఎ పొన్నాడకు పలువురి శుభాకాంక్షలు

ప్రజాశక్తి - యానాం

ముమ్మిడివరం ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ టిటిడి బోర్డు మెంబర్‌గా నియమితులవడంతో యానాం ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. యానాం తెలగా అభ్యుదయ సంఘం అధ్యక్షుడు కాటంశెట్టి వెంకట రామమూర్తి శనివారం ఎంఎల్ఎను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రామ్మూర్తి మాట్లాడుతూ పొన్నాడ సతీష్ మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యానాం ప్రెసిడెంట్ అర్థాని దినేష్‌ఉన్నారు.

నేడు ఎల్‌డిసి, స్టోర్ కీపర్ పరీక్ష

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి వ్యాప్తంగా 165 ఎల్‌డిసి, 55 స్టోర్ కీపర్ పోస్టుల భర్తీకి ఆదివారం 10 కేంద్రాల్లో పరీక్ష నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా యానాంలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆర్ఎఒ మునిస్వామి తెలిపారు. పుదుచ్చేరివ్యాప్తంగా దాదాపు 50 వేల మంది నిరుద్యోగులు దరఖాస్తు చేయగా యానాంలో సుమారు 3500 మంది దరఖాస్తు చేశారన్నారు. అభ్యర్థులు పరీక్షకు సకాలంలో హాజరు కావాలని ఆర్ఎఒ సూచించారు.


ఉప్పాడలో వెనక్కి వెళ్లిన అలలు

500 మీటర్లు వెనక్కి వెళ్లిన సముద్రం

ప్రజాశక్తి -యు. కొత్తపల్లి

నిత్యం ఎగసిపడే అలలతో ఉండే ఉప్పాడ సముద్ర తీరం శనివారం ఒక్కసారిగా 500 మీటర్లు వెనక్కి వెళ్లిపోయింది. శనివారం ఉదయం ఉప్పాడ, కాకినాడ తీర ప్రాంతం సముద్రపు అలలు రక్షణగా వేసిన రాళ్ళను తాకుతూ కెరటాలు బీచ్ రోడ్డు పైకి వచ్చాయి. ఒక్కసారిగా సముద్రం వెనక్కి వెళ్ళింది. సముద్రమంతా ఎటువంటి అలల అలజడి లేకుండా ప్రశాంత వాతావరణంలో ఉంది. శనివారం అర్ధరాత్రి నుంచి వాతావరణంలో మార్పులు ఏర్పడ్డాయి. దీంతో పలుచోట్ల వర్షం కురిసింది. పలు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. చల్లటి వాతావరణం ఏర్పడి, వర్షం కురుస్తున్నప్పటికీ సముద్రంలో ఎటువంటి అలజడి చేయకుండా, సముద్రం వెనక్కి వెళ్లడంతో పలువురు ఆశ్చర్యానికి గురవుతున్నారు.

మహారాజశ్రీ 4వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు రాజమహేంద్రవరం
O.S.No. 398/2019
Between:
M/s. Syndicate Bank,Innespeta Main Branch, Rep. by its Chief Manager, Rajamahendravaram
...Plaintiff
AND
D-1: Akula Sivaram, S/o. Adinarayana, Hindu, aged 36 Years, Business, R/o. D.No. 89-25-32, Opp. Bakrishna Ceramic Factiory, Morampudi Center, Rajahmundry.
D-2: P.Mohana Gowri Shankar, S/o. Nageswara Rao, Hindu, aged 43 Years, Business, D.No. 85-1-8, V.L.Puram, Rajahmundry, E.G.Dist.
...Defendants
పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు /నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్ప వేయుచున్నారు. కావున **ది.28-08-2023 సం॥రం తేదీ ఉదయం గం॥10:30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను.** లేని ఎడల సదరు దావా మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
జి.ఎస్.ఎస్.మురళీమోహన్
రాజమండ్రి, **జి.వి.రామలక్ష్మి**
10-8-2023. అడ్వకేట్స్, రామండ్రి.

దస్తావేజు పోయినది

నా యింటికి సంబంధించిన ది.07-05-1994వ తేదీ గల ద.నెం.1140/1994రు గల ఒరిజినల్ దస్తావేజును జిరాక్సు కాపీ తీయించు నిమిత్తం నేను ది.17-03-2023 సం॥రం తేదీన పిఠాపురం మా ఇంటి దగ్గర నుండి మున్సిపల్ ఏరియాలో గల జిరాక్సు షాపుకు నా భర్త గారి బండిపై వెళ్ళుతుండగా సదరు దస్తావేజు పెట్టిన కవరు దారిలో ఎక్కడో జారిపడిపోయినది. చుట్టుప్రక్కల ఎంత వెతికినను కనిపించలేదు. ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది చిరునామా అందజేయగలరు.

గండేపల్లి దుర్గ
భర్త: విజయదుర్గ, డో.నెం.5-2-25/ఎ, సీతయ్యగారి తోట, పిఠాపరం.
సెల్: 94933 44447

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

తూర్పు గోదావరి జిల్లా, నల్లజర్ల మండలం, ప్రకాశరావు పాలెం, గ్రామానికి చెందిన కూన పాము నాని బాబు, తండ్రి: వీర్రాజు (లేటు)కు నల్లజర్ల గ్రామ రెవిన్యూ పరిధిలో సర్వే నెంబర్ 378/1bలో 65 సెంట్లు భూమికి సంబంధించిన నెం.1891/2020 గల ఒరిజినల్ దస్తావేజులు 10-08-2023వ తేదీన ప్రకాశరావు పాలెం గ్రామం నుండి నల్లజర్ల బస్సులో వస్తూ ఉండగా దస్తావేజులు కలిగిన బ్యాగు పోయింది. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

కూన పాము నాని బాబు
డోర్ నెంబర్: 1-102, వై జ్ కాలేజీ దగ్గర, ఎస్సీ కాలనీ-ప్రకాశ రావు పాలెం, నల్లజర్ల మండలం.
ఫోన్ నెంబర్: 70934 92027

గిఫ్ట్ డీడ్ పోయినది

చాగల్లు మండలం, గౌరీపల్లి గ్రామ కాపురస్తుడు ఉండవల్లి వెంకట సత్య నరసింహా మూర్తి కుమారుడు ఉండవల్లి శ్రీహర్షిత్ తెలియజేసు కొనునది నాకు సంభందించి 2262/2006 నంబరతో కొవ్వూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టర్ కాబడిన గిఫ్ట్ డిడ్ తీసుకోని లీగల్ ఒపీనియన్ కొరకు ది.25-8-2023 కొవ్వూరులో గల ప్లిడర్ గారి వద్దకు వచ్చినాను. ప్లిడర్ గారు సదరు గిఫ్ట్ డిడ్ పరిశీలించి గిఫ్ట్ డిడ్‌కు జిరాక్స్ అడగడంతో ఒరిజినల్ గిఫ్ట్ డిడ్ తీసుకోని జిరాక్స్ నిమిత్తం కొవ్వూరు బజార్లోగల జిరాక్స్ సెంటర్‌కు బైక్ పై వెళ్లుచుండగా మార్గమధ్యలో పడిపోయినది. ఈ డాక్యుమెంట్ దొరికిన వారు క్రింద తెలిపిన అడ్రస్‌కు సమాచారం ఇప్పించండి.

ఉండవల్లి శ్రీహర్షిత్
తండ్రి: వెంకటసత్య నరసింహ మూర్తి, డో.నెం.9/18, రామాలయం వద్ద, గౌరీపల్లి, చాగల్లు మండలం, తూ॥గో॥జిల్లా.
సెల్: 95053 85557

ప్రకటన
మహారాజశ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No. 6/2023, I.A.No. 7/2023
I.P.No. 2/2021
బిట్వీన్:
దేవులపల్లి గంగాధర్ ...పిటీషనరు
అండ్
1) దూలం అప్పారావు అండ్ అదర్స్
12) వనపర్తి విజయ, భర్త: రాజబాబు, 50 సం॥లు, ఎ.కొత్తపల్లి, తొండంగి మండలం, తుని జె.సి.జె.
13) వనపర్తి రాంబాబు, తండ్రి: రాజబాబు, 25 సం॥లు, ఎ.కొత్తపల్లి, తొండంగి మండలం, తుని జె.సి.జె.
14) వనపర్తి బేబి, తండ్రి: రాజబాబు, 25 సం॥లు, ఎ.కొత్తపల్లి, తొండంగి మండలం, తుని జె.సి.జె.
...రెస్పాండెంట్లు
పై నెంబరు పిటీషనులో వాది మిమ్మల్ని ఆర్-12 టు ఆర్-14 వనపర్తి రాజబాబు వారసులుగా చేర్చమని కోరి ఉన్నారు. మీరు పై పిటీషనులో నోటీసు అందుకోనందున శ్రీ కోర్టు వారు పేపరు ద్వారా నోటీసు ఆర్డరు వేసినారు. కావున మీ అభ్యంతరములు ది.29-08-2023వ తేదీ ఉదయం గం॥10:30 పై కోర్టు వారి ఎదుట హాజరై తెలియజేయవలెను. లేని ఎడల మీకు వ్యతిరేకముగా తీర్పు చెప్పబడును.
బత్తిన లక్ష్మణ దొర
అడ్వకేట్, పిఠాపురం.
సెల్: 98481 84474

ప్రకటన
మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో :: పిఠాపురం
E.P.No. 48/2018, O.S.No. 202/2012
బిట్వీన్:
కుందేటి వరప్రసాద్ ...వాది /డి. హెచ్.ఆర్
మరియు
బంగారు లక్ష్మి & అదర్స్
...ప్రతివాదులు/ జె.డి.ఆర్స్
3వ జె.డి.ఆర్ /3వ ప్రతివాది:
3) బంగారు శ్రావణ్ కుమార్, తండ్రి: లేటు నాగేశ్వరరావు, వయస్సు 19 సం॥లు, సాయి కాన్వెంట్ స్కూల్, మెయిన్‌రోడ్డు, కోటనందూరు మండలం, తుని జె.సి.జె.లిమిట్స్
పై నెంబరు పిటీషను నందు మీరు 3వ జె.డి.ఆర్. అయిన మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపిననూ అవి తీసుకొనక ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేయుచున్నందున, మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది.05-09-2023వ తేదీ పేపరు ప్రకటన ద్వారా వాయిదా వేసియున్నారు. సదరు వాయిదాకు మీరు స్వయంగా గాని, అడ్వకేట్ ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట **ది.05-09-2023 సం॥రం తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను.** లేని ఎడల సదరు పిటీషను మీ పరోక్షమందు తీర్మానించబడున.
వాయిదా తేది : 05-09-2023
వి.వి.నగేష్
అడ్వకేట్, పిఠాపురం.
సెల్: 94403 18115